నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

### గ్రీన్ మున్సిపల్ బాండ్

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా దేశంలో తొలిసారిగా సర్టిఫైడ్ గ్రీన్ మున్సిపల్ బాండ్‌ను గాజియాబాద్ నగర పాలక సంస్థ విడుదల చేసింది. రూ. 150 కోట్లు సమీకరించనున్నారు.

**విపత్తు నిర్వహణ కమిటీ:** విపత్తు నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు 2005 చట్టంలో తీసుకు రావాల్సిన మార్పులను సూచించేందుకు కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వం వహిస్తారు.

nipuna
Every Wednesday Free Supplement
07.
7 మే 2025
పేజీలు 8

# 20 వాహనాలను సూచించడానికి ఎన్ని పటాలు కావాలి?

## పోటీ పరీక్షల ప్రత్యేకం-మ్యాథ్స్

### గతవారం తరువాయి

63. ఎ) a మరియు b లు x తో నిశ్శేషంగా భాగించబడుతాయి. అయిన a - b కూడ x తో నిశ్శేషంగా భాగించబడుతుంది.
బి) 240 మరియు 176 లు 16 తో భాగింపబడతాయి. వాటి భేదము కూడా 16 తో భాగింపబడుతుంది.
A) ఎ, బి లు సత్యం B) ఎ, బి లు అసత్యం
C) ఎ సత్యం, బి అసత్యం D) ఎ అసత్యం, బి సత్యం


64. 180 ను 1, 2, 3, 4, 5 మరియు 6 లతో నిశ్శేషంగా భాగించ వచ్చును. అలాగే 180 ను దేనితో కూడా నిశ్శేషంగా భాగించ వచ్చును.
A) ఆ సంఖ్యల కసాగు B) ఆ సంఖ్యల గసాభా
C) 80 D) 1 మరియు 2

65. ఒక బట్టల దుకాణం వాడు 886 టీ షర్టులను ఒక్కో బాక్సులో 24 టీ షర్టుల చొప్పున పేర్చితే ఎన్ని బాక్సులు తయారవుతాయి? ఎన్ని టీ షర్టులు మిగులుతాయి.
A) 36, 22 B) 36, 20 C) 38, 22 D) 38, 20

66. abc అనేది ఒక మూడంకెల సంఖ్య. దీనిని 10 చే భాగించగా వచ్చు భాగఫలం?
A) a B) ab C) b D) c

67. ఎ) ఒక మూడంకెల సంఖ్యను 100 తో భాగించినప్పుడు వందల స్థానంలోని అంకె భాగఫలం అగును.
బి) 989 ÷ 100 యొక్క భాగఫలం 89
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

68. 14 + 26 - 27 ÷ 3 x 2
A) 22 B) 62 C) 31 D) 21

69. క్రింది వాటిలో సరైనవి.
1) స్థూపంనకు 1 శీర్షం వుంటుంది
2) దీర్ఘచతురస్రంలో ఎదుటి శీర్షములను కలుపుతూ గీయబడ్డ రేఖలను కర్ణాలు అంటాం.
3)  ఇది శంఖువు యొక్క వల రూపం
A) 1,2,3 B) 1,2 C) 2,3 D) 1,3

70. ఎ) ఒక ఆకారము యొక్క అన్ని భుజాల పొడవుల మొత్తం దాని చుట్టుకొలత అవుతుంది.
బి) ఒక దీర్ఘచతురస్రాకార పొలము పొడవు, వెడల్పులు వరుసగా 60 మీ., 40 మీ. దాని చుట్టుకొలత 100 మీ.
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

71. క్రిందివాటిలో సరైనవి.
1) రెండు దీర్ఘచతురస్రాల వైశాల్యాలు సమానం అయిన వాటి చుట్టుకొలతలు సమానం
2) టాన్‌గ్రాంలో 7 ఆకారాలు వుంటాయి.
3) పట చిత్రంను బాగా అర్థం చేసుకోవడానికి స్కేలు తప్పనిసరిగా అవసరం
A) 1,2,3 B) 1,2 C) 2,3 D) 1,3

72. పట చిత్రంలో ఒక పటం 8 వాహనాలను సూచించిన 20 వాహనాలను సూచించడానికి ఎన్ని పటాలు కావలెను?
A) 1 1/2 B) 2 C) 2 1/2 D) 3

73. ఎ) లవము 1 గా గల భిన్నాలను ఏకాంక భిన్నాలు అంటాం.
బి) $\frac{1}{3},\frac{1}{7},\frac{1}{8}$ లు ఏకాంక భిన్నాలు
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ అసత్యం బి సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

74. $\frac{1}{6},\frac{1}{2},\frac{1}{3},\frac{1}{5}$ లను ఆరోహణ క్రమంలో రాయుము.
A) $\frac{1}{2},\frac{1}{3},\frac{1}{5},\frac{1}{6}$ B) $\frac{1}{6},\frac{1}{5},\frac{1}{3},\frac{1}{2}$
C) $\frac{1}{6},\frac{1}{5},\frac{1}{2},\frac{1}{3}$ D) $\frac{1}{6},\frac{1}{2},\frac{1}{5},\frac{1}{3}$

75. $\frac{5}{9}$ యూనిట్‌లు పొడవు కలిగిన రిబ్బన్ నుండి $\frac{2}{9}$ యూనిట్లు పొడువు గల రిబ్బన్ ముక్కను కత్తిరించిన మిగిలిన రిబ్బన్ పొడవు
A) $\frac{1}{9}$ యూనిట్లు B) $\frac{2}{9}$ యూనిట్లు
C) $\frac{3}{9}$ యూనిట్లు D) $\frac{4}{9}$ యూనిట్లు

76. క్రిందివాటిలో సరైనవి.
1) 205 సెం.మీ. = 2 మీ. 50 సెం.మీ.
2) మస్తాన్ 10 మీ. గోడను కట్టాలనుకుని 4 మీ. 10 సెం.మీ. గోడ పూర్తి చేసినట్లయితే ఇంకనూ 5 మీ. 9 సెం.మీ. కట్టాలి
3) 1 గంట 12 నిమిషాల 10 సెకన్లు = 4330 సెకన్లు
A) 1,2,3 B) 1,2 C) 1 D) 3

77. రామయ్య తన పొలంలో ఉదయం 3 గంటల 45 నిమిషాలు, సాయంత్రం 3 గంటల 55 నిమిషాలు పనిచేసాడు. అయితే అతను పొలంలో పనిచేసిన మొత్తం సమయం?
A) 6 గం. 40 ని.లు B) 7 గం. 40 ని.లు
C) 8 గం. 40 ని.లు D) 7 గం. 10 ని.లు

78. 5, 0, 8, 4, 3 అను అంకెలను ఉపయోగిస్తూ రాసిన 7 అంకెల గరిష్ట మరియు కనిష్ట సంఖ్యల మధ్య భేదం ఎంత?
A) 8885430 B) 8881972
C) 5884972 D) 3000458

79. 1) 720, 563, 042 లో 720 మిలియన్లు ఉన్నాయి.
2) 147, 235, 857 లో పది మిలియన్ల స్థానంలో 4 వుంది
3) పది మిలియన్లు - కోటి
4) గూగుల్ ప్లెక్స్ - $10^{10^{100}}$
వీటిలో సత్యమైనవి.
A) 1,2,3,4 B) 1,2,3 C) 2,3,4 D) 1,3,4

80. 1 మిలియన్ = ...... వేలు
A) 10 B) 100 C) 1000 D) 10000

81. 6 అంకెల కనిష్ట బేసి సంఖ్య మరియు 5 అంకెల గరిష్ట సరి సంఖ్యల మొత్తం?
A) 199999
B) 6 అంకెల కనిష్ట సంఖ్య, 5 అంకెల గరిష్ట సంఖ్యలో మొత్తం
C) 999 999 D) A మరియు B

82. శివ వద్ద రూ.52490 వుంది. అతను రూ.15870 కు ఆవును మరియు రూ.25785 కు బర్రెను కొన్న అతని వద్ద మిగిలిన సొమ్ము?
A) 41655 B) 25785 C) 15870 D) 10835

83. ఎ) లాభం = అమ్మిన వెల - కొన్న వెల
బి) ఒక వ్యక్తి ఒక వస్తువును రూ.28000 లకు కొని దానిని రూ. 40000 లకు అమ్మిన అతనికి రూ.12000 లాభం వచ్చును.
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం D) ఎ అసత్యం బి సత్యం

84. ఒక సైకిల్‌ను రూ.1500 లకు కొని రూ.1350 కి అమ్మిన అతనికి లాభమా, నష్టమా ఎంత?
A) రూ.150 లాభం B) రూ.150 నష్టం
C) రూ.100 లాభం D) రూ.100 నష్టం

85. ఒక మోటారు సైకిల్‌ను రూ.42500 లకు కొని, దానిని రూ.1800 నష్టంతో అమ్మిన, అమ్మిన వెల ఎంత?
A) రూ.44300 B) రూ.40700
C) రూ.39700 D) రూ.38700

86. ఒక వస్తువును రూ.250 లాభంతో రూ.1050 లకు అమ్మిన ఆ వస్తువు కొన్నవెల ఎంత?
A) రూ.1300 B) రూ.1150
C) రూ.800 D) రూ.750

87. ఒక రైలు గంటలో 143 కి.మీ. దూరం ప్రయాణించిన ఒక రోజులో ఎంత దూరం ప్రయాణిస్తుంది. (కి.మీ.)
A) 3432 B) 3232 C) 3032 D) 2932

88. ఒక 3 అంకెల సంఖ్యలో ఒకట్ల స్థానం వందల స్థానానికి మూడు రెట్లు, పదుల స్థానం ఒకట్ల స్థానంలో సగం మరియు వందల స్థానంలో కనిష్ట ప్రధాన సంఖ్య వుండాలి అయిన ఆ సంఖ్య?
A) 632 B) 362 C) 236 D) 326

89. క్రిందివాటిలో సరైనవి.
1) ఒక సంఖ్యను '1' చే గుణించినా అదే సంఖ్య వచ్చును
2) ఒక సంఖ్యను '0' చే గుణించినా సంకలన తత్సమాంశం వచ్చును
3) విభాజ్యం - శేషం = విభాజకం x భాగఫలం
A) 1,2,3 B) 1,2 C) 2,3 D) 1,3

90. ఎ) ముందుగా ఒక వస్తువు యొక్క ధరను కనుగొని తరువాత కావలసిన వస్తువుల ధరను కనుగొనుటను ఏక వస్తు పద్ధతి అంటాం
బి) 10 జామకాయల వెల రూ.50 లు అయిన 7 జామకాయల వెల రూ.35
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ అసత్యం బి అసత్యం D) ఎ సత్యం బి అసత్యం

91. ఒక పబ్లికేషన్ జులై నెలలో 3875 పుస్తకాలను ముద్రించిన అదే వంతున లీపు సం.లో ఎన్ని పుస్తకాలు ముద్రిస్తారు?
A) 125 B) 28125 C) 45625 D) 45750

92. ఒక సైకిల్ వెల రూ.3950. మోటారు సైకిల్ వెల, సైకిల్ వెలకు 13 రెట్లు అయిన మోటారు సైకిల్ వెల?
A) 31350 B) 41350 C) 51350 D) 55300



93. 1 x 9 = 9
12 x 9 = 108
123 x 9 = 1107
................ లను పరిశీలించి 12345 x 9 =
A) 11105 B) 111105
C) 1111105 D) 1111104

94. ఎ) ఒక సంఖ్య యొక్క ఒకట్ల స్థానంలో 0, 2, 4, 6, 8 లలో ఏది వున్న అది '2' చే నిశ్శేషంగా భాగించబడుతుంది.
బి) 4301 అనేది '2' చే నిశ్శేషంగా భాగించబడదు.
A) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

95. క్రిందివాటిలో సరైనవి.
1) ఒక సంఖ్య, దాని యొక్క అన్ని గుణిజాలను నిశ్శేషంగా భాగిస్తుంది
2) ఒక సంఖ్య యొక్క ఒకట్ల స్థానంలో 0 లేక 5 వుంటే ఆ సంఖ్య 5 చే నిశ్శేషంగా భాగిస్తుంది
3) 7885 అనేది 10 చే నిశ్శేషంగా భాగించబడుతుంది
A) 1,2,3 B) 1,3 C) 1,2 D) 2,3

96. 786A అనే సంఖ్య 5 చే నిశ్శేషంగా భాగింపబడిన అటువంటి సంఖ్యలు ఎన్ని?
A) 0 B) 1 C) 2 D) 3

97. 10 చే నిశ్శేషంగా భాగింపబడే అన్నీ సంఖ్యలు వేటితో కూడా నిశ్శేషంగా భాగించబడుతాయి.
A) 2 B) 5
C) 10 యొక్క అన్నీ కారణాంకాలు D) అన్నీ

98. 147 యొక్క అంకమూలం?
A) 12 B) 9 C) 4 D) 3

99. క్రిందివాటిలో 3 చే నిశ్శేషంగా భాగించబడే సంఖ్య?
A) 349 B) 433 C) 1106 D) 2343

100. క్రిందివాటిలో 4 చే నిశ్శేషంగా భాగించబడే సంఖ్య
A) 1235 B) 3634 C) 6850 D) 6432

101. 304X అను సంఖ్య 4 చే నిశ్శేషంగా భాగించబడుతుంది. అయిన X విలువ?
A) 0 B) 4 C) 8 D) అన్నీ

102. 58A6 అను సంఖ్య 4 చే నిశ్శేషంగా భాగించబడుతుంది. అయిన అటువంటి సంఖ్యలు ఎన్ని?
A) 10 B) 9 C) 6 D) 5

103. 53xy అను సంఖ్య 4 చే నిశ్శేషంగా భాగించబడుతుంది. అయిన అటువంటి సంఖ్యలు ఎన్ని?
A) 26 B) 25 C) 20 D) 10

104. 3, 4, 5, 6 అను అంకెలను ఉపయోగించి రాసిన 4 అంకెల సంఖ్యలు ఎన్ని 6 చే నిశ్శేషంగా భాగించబడుతాయి?
A) 24 B) 12 C) 6 D) 2

105. 1, 4, 5, 8 అను అంకెలను ఉపయోగించి రాసిన 4 అంకెల సంఖ్యలు ఎన్ని 9 చే నిశ్శేషంగా భాగించబడుతాయి?
A) 24 B) 12 C) 6 D) 1

106. 4X468 అను సంఖ్య 6 చే నిశ్శేషంగా భాగించబడును. అయిన X స్థానంలో వుండగలిగిన గరిష్ఠ అంకె?
A) 9 B) 8 C) 7 D) 6

107. ఏ కనిష్ఠ సంఖ్యను కలిపిన 289279 అనేది 8 చే నిశ్శేషంగా భాగించబడుతుంది?
A) 0 B) 1 C) 2 D) 3

108. 145X2 అనేది 8 చే నిశ్శేషంగా భాగించబడుతుంది. X స్థానంలో వుండే కనిష్ట అంకె
A) 0 B) 1 C) 2 D) 7

109. 64 యొక్క సరి కారణాంకాల సంఖ్య?
A) 8 B) 7 C) 6 D) 1

110. 40 నుంచి 80 వరకు వుండే ప్రధాన సంఖ్యలు ఎన్ని?
A) 25 B) 15 C) 10 D) 9


111. 36 = a x a x b x b ఇక్కడ a, b లు ప్రధాన సంఖ్యలు అయిన a + b =
A) 5 B) 3వ ప్రధాన సంఖ్య
C) ఒకట్ల స్థానంలో 5 వుండే ప్రధాన సంఖ్య D) అన్నీ

112. రెండు సంఖ్యల కసాగు 90 మరియు గసాభా 3 ఆ సంఖ్యలలో ఒకటి 18 అయిన రెండవ సంఖ్య?
A) 270 B) 27 C) 18 D) 15

113. ఏ కనిష్ఠ సంఖ్యలో వుండే విద్యార్థులకు 5 మందిని కలుపగా వారిని 3 సమూహాలుగా 12, 15 లేక 18 వుండే విధంగా విభజించవచ్చు?
A) 180 B) 175 C) 185 D) 150



114. ఏ గరిష్ఠ సామర్థ్యం గల పాత్రతో మూడు డ్రమ్ములలో వుండే ఆయిల్ 32 లీ, 24 లీ., 40 లీ.ను కొలవగలం (లీటర్లలో)
A) 3 B) 4 C) 6 D) 8

115. క్రిందివాటిలో సరైనవి.
1) మితులు లేని జ్యామితీయ భావన బిందువు
2) కిరణం యొక్క పొడవును ఖచ్చితంగా కొలవగలం
3) ఒక బిందువుగుండా అనంతమైన రేఖలను గీయగలం
4) ├┤ పటంలో 4 లంబకోణాలు వున్నాయి
A) 1,2,3,4 B) 1,2,3 C) 2,3,4 D) 1,3,4

116. క్రింది వాటిలో ఏది సరళరేఖలు, వక్రములతో వుండే సరళ సంవృత పటం?


117. ఆంగ్ల వర్ణమాలలో ఎన్ని అక్షరాలకు విభిన్నమైన ప్రతిబింబాలు వుంటాయి?
A) 26 B) 15 C) 11 D) 8

118. ఆంగ్ల వర్ణమాలలో ఎన్ని అక్షరాలు సౌష్ఠవంగా ఉంటాయి?
A) 26 B) 16 C) 15 D) 11

119.  ను సవ్యదిశలో $\frac{1}{4}$ భాగం త్రిప్పిన ఆకారం?


120. 28 సెం.మీ. పొడవు గల తీగను చతురస్రాకారంగా మార్చిన దాని భుజం పొడవు (సెం.మీ.లలో)
A) 112 B) 28 C) 7 D) 4

121. క్రిందివాటిలో సరైనది?
1) బార్‌గ్రాఫ్‌లో దీర్ఘచతురస్రాల వెడల్పులు సమానం
2) బార్‌గ్రాఫ్‌లో దీర్ఘచతురస్రాల మధ్య ఖాళీ సమానం
3) బార్‌గ్రాఫ్‌కి స్కేలు తప్పనిసరిగా నమోదు చేయాలి
A) 1,2,3 B) 1,2 C) 1,3 D) 2,3

122. "ఫాదర్ ఆఫ్ మోడరన్ స్టాటిస్టిక్స్ ఇన్ ఇండియా" అను గౌరవాన్ని పొందిన వ్యక్తి?
A) ఆర్యభట్ట B) సి.ఆర్.రావు
C) మహలనోబిస్ D) రామానుజన్

### KEY

| | | | | |
|---|---|---|---|---|
| 63.A | 64.D | 65.A | 66.B | 67.C |
| 68.A | 69.C | 70.C | 71.C | 72.C |
| 73.A | 74.B | 75.C | 76.D | 77.B |
| 78.C | 79.A | 80.C | 81.D | 82.D |
| 83.A | 84.B | 85.B | 86.C | 87.A |
| 88.C | 89.A | 90.A | 91.D | 92.C |
| 93.B | 94.B | 95.C | 96.C | 97.D |
| 98.D | 99.D | 100.D | 101.D | 102.D |
| 103.B | 104. B | 105. A | 106.B | 107.B |
| 108. B | 109.C | 110.D | 111.D | 112.D |
| 113.B | 114.D | 115.D | 116.D | 117.B |
| 118.B | 119.B | 120.C | 121.A | 122.C |

బీవీ రమణ
డైరెక్టర్, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

